www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 10 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3,శుక్రవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 10 | Rangareddy | Editor : Yela Purushotham | 3,Friday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## హయత్ నగర్‌లో చేనేత సహకార సంఘం మహాసభ





హయత్ నగర్, 2, ఏప్రిల్,(నగర నిజం) : శ్రీ భావనాఋషి దేవ చేనేత సహకార సంఘం మహాసభ హయత్ నగర్ సంఘ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు తాటి ఎల్లయ్య నేతృత్వంలో విస్తృతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ అభివృద్ధి, నేత కార్మికుల సంక్షేమం పై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సభలో సభ్యులకు మగ్గం స్టాండ్లు అందజేయడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. 50 సంవత్సరాలు పూర్తి చేసిన నేత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్లు కల్పించాలనే అంశంపై సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చేనేత రంగానికి ప్రభుత్వం నుంచి మరింత సహాయం అందించాలని కూడా సమావేశంలో కోరారు.సంఘంలో చీఫ్ ప్రమోటర్‌గా ఉన్న రాపోల్ తిరుమలేష్‌పై మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, సభ్యుల మెజార్టీ మద్దతుతో ఆయనను పదవి నుంచి తొలగించారు. మార్చి 1న జరిగిన జనరల్ బాడీ సమావేశానికి మొత్తం 79 మంది సభ్యులు హాజరై, వారి సమక్షంలో ఈ నిర్ణయం అమలు చేశారు.సంఘ పరిపాలనను మరింత పారదర్శకంగా నిర్వహించాలని సభ్యులు సూచించారు. భవిష్యత్తులో సంఘ కార్యకలాపాలను సమర్థంగా నడిపించేందుకు కొత్త నాయకత్వం కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరం దాసు నరసింహ, కోశాధికారి గుండు ప్రభాకర్, డైరెక్టర్లు గోస్కోజు జనార్దన్, కోడి సత్యనారాయణ, విజయలక్ష్మి, ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నగరనిజం

# జిల్లా అనుబంధం

## పటాన్‌చెరులో ఉద్రిక్తత

### కాట శ్రీనివాస్ గౌడ్ నివాసం వద్ద పోలీసుల ముట్టడి









నగర నిజం ఏప్రిల్ 02 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బుధవారం పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గృహంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన సవాల్ ప్రకారం గురువారం బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆయన నివాసం వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, ఇంటిని ముట్టడించారు.కాట శ్రీనివాస్ గౌడ్ శివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు ముందుగానే అడ్డుకోవడంతో పరిస్థితి రణరంగంగా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది.చర్చకు వెళ్లకుండా తమను గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని కాట శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను పోలీసులు నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా 'నాయకత్వ కార్యక్రమం'

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్**





నగర నిజం ఏప్రిల్ 02 హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన "నాయకత్వ కార్యక్రమం" ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు.

### యువతకు దిశానిర్దేశం చేసిన హరీష్ రావు

ఈ సందర్భంగా హరీష్ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. యువత కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, అప్పుడే దేశానికి గొప్ప నాయకులు అందుతారని ఆయన ఆకాంక్షించారు.

### విద్యార్థులతో మమేకమైన ఐలాపూర్ మాణిక్ యాదవ్

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించిన ఆయన, వారి ఆలోచనలు మరియు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సామాజిక బాధ్యతతో పనిచేసే ప్రతి యువకుడికి తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

### కార్యక్రమ ఉద్దేశ్యం:

యువతలో దాగి ఉన్న నాయకత్వ పటిమను వెలికితీయడం, సామాజిక అంశాలపై వారికి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన నిర్వాహకులను, విద్యార్థులను మాణిక్ యాదవ్ అభినందించారు. ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వర్సిటీ నాయకులు మరియు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో

### యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స



ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 2 ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్థరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ జి విక్రమ్ కుమార్ శ్రీధర్ రావు బాల కృష్ణ నవీన్ నాగార్జున పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కొరకు నిర్వహించు రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేయండి




ఖమ్మం:( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 2,ఖమ్మం : 4వ తారీఖున ఖమ్మం జిల్లా క్రైస్తవుల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు గుడ్ ఫ్రైడే , ఈస్టర్ ( యేసుక్రీస్తు మరణ , పునరుత్థానముల ) సందర్భంగా జయహో జీసస్ – యేసు లేచి యున్నాడు రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని కోరుతూ సిఎస్ఐ సెంట్ మేరీ చర్చి కాంపౌండ్ నందు బ్యానర్ లను ఆవిష్కరించారు . ఖమ్మం పట్టణ మరియు రఘునాథ పాలెం , పాలేరు నియోజకవర్గం , ఖమ్మం రూరల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు సిఎస్ఐ మిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు సాగనున్న ర్యాలీ సందర్భంగా యేసు సువార్త ప్రకటించుటకు , ప్రపంచ శాంతి కోసం చేయడం మంచిది అని యావత్ క్రైస్తవ ప్రజలు సంఘ , సిద్ధాంత భేదము లేకుండా కదిలి రావాలని పిలుపునిచ్చినారు . ఈ కార్యక్రమానికి బాధ్యత వహించన రన్ ఫర్ జీసస్ ఖమ్మం కో ఆర్డినేటర్ రమేష్ బాబు చాలా మంచి కార్యక్రమం అని అభినందించినారు . ఈ సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ జేకర్యా , వేముల సత్యం , ఏర్పుల ప్రభాకర్ రావు (హెబ్రోన్ ఎల్డర్) , పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ , సిఎస్ఐ చర్చి సెక్రటరీ సుధాకర్ , యూత్ సెక్రటరీ ఏర్పుల కిషోర్ , పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు కొమ్ము బాబురావు , పాల్ సంజీవరావు , రమేష్ పాల్ , నేలాల బాలస్వామి (సుజనరాయ్ మినిస్ట్రీస్) , సామ్యూల్ పిన్ని , చిన్ని డేవిడ్ , జీవ రత్నం , సురేష్ , సుగుణ రాజేంద్రం , సురేష్ , రవి కిరణ్ , పల్లా కిషోర్ , దాసు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం(కోయిల్ సాగర్)ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తా

**అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం**

**కోయిల్ సాగర్ గ్రామ సర్పంచ్ ముద్దంగుల చంద్రప్ప**



ఏప్రిల్ 2,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ ముద్దంగుల చంద్రప్ప ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు.అదేవిధంగా 500రూపాయల సబ్సిడీ సిలిండర్,గృహ జ్యోతి పథకం ద్వారా జీరో కరెంటు బిల్లు రానివారు కూడా దరఖాస్తులను అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రప్ప మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలందరి సహకారం తో బొల్లారం ను ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు,గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభలో బహుజన హక్కుల కోసం గళమెత్తిన నేతలు





ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (నగర నిజం): బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో గౌడ సంఘాల సమన్వయ కమిటీ, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబాల నారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. సభలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ అధికారి మరియు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, విప్లవ గాయని విమలక్క, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పాపన్న గౌడ్ సాధారణ స్థాయి నుంచి ఎదిగి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలోనే బహుజన సైన్యాన్ని సమీకరించి, కోటలను నిర్మించి ప్రజలను పాలకులుగా తీర్చిదిద్దిన చరిత్రాత్మక నాయకుడిగా ఆయనను పేర్కొన్నారు. ప్రస్తుతం పాపన్న చరిత్రను సమాజంలో విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాపన్న స్ఫూర్తితో బహుజన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేతలు జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, పార్కులు, రోడ్లకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గ గౌడ్, బైరు శేఖర్, బత్తిని కీర్తిలత గౌడ్, యెలికట్ట విజయ్ కుమార్ గౌడ్, లింగేశ్ యాదవ్, సింగం నాగేశ్వర్, చెన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఘనంగా వార్డు సభలు

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కార్యక్రమం**




నగర నిజం ఏప్రిల్ 02 సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ పురపాలక సంఘం పరిధిలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం అన్ని వార్డుల్లో వార్డు సభలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 26 వార్డులను కవర్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం, రామాలయం ప్రాంగణం, రుద్రారం, లక్డారం మరియు చిట్కుల్ వార్డు కార్యాలయాల వద్ద ఈ సభలు జరిగాయి. గత కొంతకాలంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను 'ప్రగతి సూచికల నివేదిక' రూపంలో ప్రజలకు వివరించారు.వార్డుల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు అర్హులకు ఏ విధంగా అందుతాయనే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోటే సుమలత మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రణాళిక ద్వారా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ సభల్లో మున్సిపల్ కమిషనర్ బి. వెంకట కిషన్ రావు, స్థానిక వార్డు కౌన్సిలర్లు, ప్రత్యేక అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# బహుజన చక్రవర్తి పాపన్నకు ఎల్బీనగర్‌లో ఘన నివాళి

**కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్**



ఎల్బీనగర్ ఏప్రిల్ 2 (నగర నిజం): హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, "కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్," 'తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్' పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, తక్కువ సైన్యంతోనే గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పించారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**అడవి అజిలాపూర్ సర్పంచ్ అక్కినోళ్ల అనంతమ్మ**



ఏప్రిల్ 2,(నగరనిజం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం అడవిఅజిలాపూర్ గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ అక్కినోళ్ల అనంతమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు.అదేవిధంగా 500 రూపాయల సబ్సిడీ సిలిండర్,గృహ జ్యోతి పథకం ద్వారా జీరో కరెంటు బిల్లు రానివారు కూడా దరఖాస్తులను అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనంతమ్మ మరియు అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు,గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో ఘనంగా 'హనుమాన్ శోభాయాత్ర

**ర్యాలీని ప్రారంభించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి**

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ అంజయ్య మరియు పార్టీ ముఖ్య నాయకులు**





నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, ఏప్రిల్ 2 హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గురువారం స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ముందుగా ఆదర్శ్ రెడ్డి దేవాలయంలో హనుమాన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత హనుమంతుని ధైర్యాన్ని, సేవా నిరతిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. భక్తిభావంతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతను చాటుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ కృష్ణ కాంత్, పార్టీ నాయకులు సంపత్, జానీ, రామ్ శంకర్, రవి తేజ, నవీన్ గౌడ్, నాగరాజు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు, స్థానిక ప్రజలతో పాత రామచంద్రాపురం పురవీధులన్నీ జై శ్రీరామ్, జై హనుమాన్ స్మరణలతో మారుమోగాయి.

# బహుజన రాజ్య స్థాపన చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



చౌటుప్పల్ 2 ఏప్రిల్ (నగర నిజం) :చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పరిధిలో శ్రీ కంఠమహేశ్వర గౌడ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘ అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు,పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కుతుబ్ షాహీల తో పోరాడి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన వీరుడు సర్దార్ పాపన్న అన్నారు. మొఘల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు, కార్యదర్శి మారగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ రక రకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి, జాగీర్దారులు, దొరలు, చేసే దురాగతాలను ఎదురించి బానిసత్వ నుండి విముక్తి కల్పించాలని గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగుర వేసిన ధీరుడు.భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడు అని చరిత్ర లిఖించని మహనీయుడు కొనియాడారు. యెల్లగిరి గ్రామ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు, శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణలో మొఘలుల పాలన అంతానికి పోరాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్ కందగట్ల సురేందర్ రెడ్డి వార్డ్ సభ్యులు బాలగోని శివ యాదవ్, మేకల సందీప్ రెడ్డి,కొత్త ప్రవీణ్ యాదవ్ , కొత్త బాలరాజు యాదవ్ , సెక్రటరీ భవాని,మారగోని అశోక్ గౌడ్ , జంగయ్య గౌడ్ ,దయాకర్, మల్లేశం,,శ్రీను, శంకరయ్య, పల్సం అంజయ్య గౌడ్,చిన్న అంజయ్య , డోనూరి ప్రవీణ్ రెడ్డి, గుడ్డేటి మల్లేష్ యాదవ్, పాండు రెడ్డి,నవ్య,సాయి రెడ్డి రామిరెడ్డి నోముల రాంరెడ్డి , సుర్కంటి కుమార్ రెడ్డి ,బాలగోని లక్ష్మమ్మ, గుడ్డేటి మల్లేష్ ,కొలకపల్లి శివమ్మ ,కొత్త భారతమ్మ, కొత్త శంకరయ్య, కొత్త లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలి

**అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ మద్యపాగ కృష్ణ.**



మోయినాబాద్ ఏప్రిల్ 02, (నగరనిజం): గ్రామానికి సంబంధించిన అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ మధ్యపగ కృష్ణ సూచించారు. గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా మోయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మధ్యపగ కృష్ణ అధ్యక్షతన రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ"ఆలపించి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు. కరెంట్ లైన్ మ్యాన్ ప్రజలకు అందుబాటులో ఉండట్లేదు అని గ్రామ రైతులు అధికారులకి విన్నవించుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పంచాయతీ సెక్రటరీ కవిత ప్రజలకు చదివి వినిపించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వాలు ఇల్లు కట్టుకున్నారు. ఎస్సీ కాలనీలో స్తంభాలు సరిగ్గా లేక లైట్లు వేయడానికి ఇబ్బంది అవుతుందని గ్రామ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి విద్యుత్ అధికారులకు చెప్పారు.గ్రామ పంచాయతీ అధికారి (జిపిఓ) రాజేష్ మాట్లాడుతు మన గ్రామంలోని కొత్తగా రేషన్ కార్డు అప్లికేషన్ చేస్కున్న 74 మంది అర్హత సభ్యులకి రేషన్ కార్డులు ఆమోదించబడింది. ఇంకా ఎవ్వరైనా రేషన్ కార్డు లేని వారు మీ సేవలో ధరఖాస్తు చెస్కుంటే అవి పై అధికారులకి పంపుతాము అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అదికారి డాక్టర్ దేవి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# "డిజిటల్ అరెస్ట్ పేరుతో దోపిడీ.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: డీఐ కిరణ్"





మేడ్చల్ ఏప్రిల్ 2 (నగరం నిజం) మేడ్చల్ నేర విభాగం పోలీసులు ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపై వివరించారు.ఈ సందర్భంగా డీఐ కిరణ్ మాట్లాడుతూ "డిజిటల్ అరెస్ట్" అనే పదానికి చట్టంలో ఎలాంటి ప్రాముఖ్యత లేదని స్పష్టం చేశారు. సైబర్ మోసగాళ్లు ఈ పేరుతో ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలాంటి కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినప్పుడు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసులు యూనిఫామ్‌లో వచ్చి డిజిటల్ అరెస్టులు చేయరని, చట్టంలో అలాంటి విధానం ఎక్కడా లేదని ఆయన వివరించారు. తక్కువ ధరలకు వాహనాలు, మొబైల్ ఫోన్లు అమ్ముతామని చెప్పి ముందస్తుగా డబ్బులు అడిగే వారిని నమ్మకూడదని హెచ్చరించారు. నేరుగా చూసి కొనుగోలు చేయడం ద్వారానే మోసాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.అదేవిధంగా అవసరం లేని అప్లికేషన్లు మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొరపాటున ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శక్రులాల్, కానిస్టేబుళ్లు శ్యామ్ చౌహన్, పూజిత, అక్షర, రాజు పాల్గొన్నారు.

# గతం తప్పిదాలు చేయకూడదు....

**అధికారులను నిలదీసిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్**






మెదక్ జిల్లా ఏప్రిల్ 02 ప్రతినిధిమెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో ప్రజాప్రాణాలిక 99 రోజుల్లో భాగంగా అధికారులు పాల్గొన్నారు మున్సిపల్ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ వేదాంత్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా టి పి ఓ పావని రావు మేనేజర్ శ్రీకాంత్ వార్డు సమస్యల గురించి కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ వార్డులోని అనేక సమస్యలు ఉన్నాయని దానికి ప్రజలు సహకారం కూడా ఉండాలని శానిటైజర్ 100% ఉండాలని అలాగే మన వార్డ్ యొక్క పరిశుభ్రత ఉంచుకోవాలని ప్లాస్టిక్ అనేది నిషేధించాలని అలాగే అధికారులకు ఇందిరమ్మ ఇళ్ల గురించి పింఛన్ల గురించి సూచించారు కొత్త పింఛన్లకు అప్లికేషన్ పెట్టుకోవాలని గతంలో అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకు మంజూరయ్యాఅని కొన్ని పెండింగ్లో ఉన్నాయని అవి కూడా పరిష్కరించే విధంగా అధికారులకు అడుగుతానని తెలిపారు అలాగే వార్డులోని కొన్ని సమస్యలు ఉన్నాయని వర్షాకాలము ఇళ్లలోకి నీళ్లు వస్తాయని మ్యానువలు రిపేరు ఉన్నాయని దానికి ముందు చర్యలుగా తీసుకోవాలని అధికారులకు తెలిపారు రోడ్డు వేసి రెండు నెలలు గడుస్తున్న స్పీడు బ్రేకులు వేయలేదని అధికారులను నిలదీశారు వచ్చే ఎజెండా లో వేసవికాలంలో భాగంగా బోరు వెయ్యాలని కొన్ని వీధి దీపాలు రిపేర్ లో ఉన్నాయని కొన్ని కొత్తవి ప్రతిపాదించారు టిపిఓ పావని మాట్లాడుతూ వార్డులోని సమస్యలు పరిష్కరించుకునే విధంగా మీ వార్డు కౌన్సిలర్ గారి దృష్టికి తీసుకురావాలని అలాగే ఇంటి పన్ను కూడా 100% టాక్స్ పే చెయ్యాలని అప్పుడే మన వార్డు అభివృద్ధి అవుతుందని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రభుత్వ పథకాలు ఇంద్రమ్మ ఇల్లు కొత్త పింఛన్లు రేషన్ కార్డులు అటువంటి పథకాలు అందరు వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిజం వృత్తికి గౌరవం తెచ్చిన వ్యక్తి నాగరాజు

## -బండి రమేష్ నివాళి-



కూకట్పల్లి, ఏప్రిల్ 2 (నగర నిజం ప్రతినిధి): వృత్తినే దైవంగా భావించి జర్నలిజం రంగానికి విశేష సేవలందించిన నాగరాజును టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్మరించుకున్నారు. నాగరాజు మరణించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం మియాపూర్‌లోని ఆయన సోదరుడి గృహంలో కుటుంబ సభ్యులు సంవత్సరీకం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన బండి రమేష్, స్థానిక నాయకులతో కలిసి నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిజాలను నిగ్గు తేల్చడంలో పాత్రికేయ వృత్తికి గౌరవం తీసుకురావడంలో నాగరాజు ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.వృత్తి పరంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగిన వ్యక్తిగా నాగరాజు నిలిచారని తెలిపారు. ఆయన సేవలు జర్నలిజం రంగానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం తనకు వ్యక్తిగతంగా బాధ కలిగించిందని భావోద్వేగంతో గుర్తుచేశారు.నాగరాజు కుటుంబ సభ్యులకు తాను, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని బండి రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాలు, ఫణిందర్, గోవిందు రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టలో హనుమాన్ జయంతి వేడుకలు





బాలాపూర్ డివిజన్ ఏప్రిల్ 2 (నగర నిజం) మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్లోని బాలాపూర్ నందు దేవతల గుట్ట స్వయంభు హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ నిర్వాకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అర్చకులచే పూజలు ఘనంగా చేశారు.వచ్చే భక్తులకు హనుమంతుని దర్శనం కల్పించి వారికి మంచినీరు, పులిహోర, స్వీట్ అన్నము అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దేవతలగుట్ట హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ శివారెడ్డి, కళ్లెం సంజీవరెడ్డి, కళ్లెం ప్రకాశ్ రెడ్డి, కళ్లెం భారతి రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

**వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు**





ఏప్రిల్ 2,(నగరనిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు.అదేవిధంగా 500రూపాయల సబ్సిడీ సిలిండర్,గృహ జ్యోతి పథకం ద్వారా జీరో కరెంటు బిల్లు రానివారు కూడా దరఖాస్తులను అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలందరి సహకారం తో వెంకటాయపల్లి ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు,గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**వికారాబాద్ టౌన్ రూరల్ పాస్టర్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్.**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగరనిజం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ టౌన్ మరియు రూరల్ పాస్టర్లుకోరుతున్నారు. శనివారం ఉదయం 6 గంటలకు వికారాబాద్ ఎన్టీ రామారావు చౌరస్తా నుండి ఆలంపల్లి దర్గా వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు వికారాబాద్ టౌన్ మరియు రూరల్ పాస్టర్లు విశ్వాసులు పెద్ద సంఖ్యలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీలో తప్పనిసరిగా అన్ని సంఘాల వారు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# నందిగామలో ఘనంగా గ్రామసభ

## అభివృద్ధి పనులపై చర్చ



నగర నిజం ఏప్రిల్ 02:సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ ఎల్లగోనీ విక్రం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మండల స్థాయి అధికారులు పాల్గొని గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది.ప్రజా సమస్యలే అజెండాగా.. గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వేసవి దృష్ట్యా గ్రామమంతటా అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేయాలని కోరారు.పారిశుధ్యం:డ్రైనేజీల నిర్వహణ, చెత్త సేకరణ క్రమబద్ధంగా జరగాలని విన్నవించారు.అంతర్గత రహదారుల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణంపై చర్చించారు.ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అధికారుల హామీ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన తహసీల్దార్ హరిబాబు, ఎంపీటీవో యాదగిరి, ఈవో రాజేందర్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని సర్పంచ్ విక్రం గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామ ప్రముఖులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నగరనిజం
3 శుక్రవారం,ఏప్రిల్,2026

# సిద్ధాంతి హనుమాన్ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**54 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలు ఆర్.గణేష్ గుప్తా,కొలను మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రారెడ్డి, మేకల వెంకటేష్ ముదిరాజ్, కొలను రమణారెడ్డి**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ లోని శంషాబాద్ సిద్ధాంతి హనుమాన్ దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. గురువారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సిద్ధాంతి హనుమాన్ దేవాలయానికి భక్తులు క్యూ కట్టారు. పార్టీలకు అతీతంగా కాషాయ కండువాలు ధరించిన నేతలు, హిందుత్వ వాదులంతా ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొలను మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రారెడ్డి, సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, కొలను రమణారెడ్డి, బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, రాచమల్ల జగన్మోహన్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ (ట్రాఫిక్ ఎస్ఐ),స్థానిక నేతలు సతీష్ రెడ్డి అలియాస్ లడ్డు, రాచమల్ల రమేష్, బొబ్బిలి హనుమంతు ముదిరాజ్, పిట్టల సుధాకర్ ముదిరాజ్, పిట్టల నరసింహా ముదిరాజ్, రజక సంఘం నేత శ్రీనివాస్ తదితరులు హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్లు స్వామివారికి కానుకలుగా సమర్పించారు.

**54 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహానికి శంకుస్థాపన**

సిద్ధాంతి హనుమాన్ దేవాలయానికి ఎదురుగా హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన 54 అడుగుల ఎత్తులో ప్రతిష్టించ తలపెట్టిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు నిర్వహించిన భూమి పూజలో పార్టీలకు అతీతంగా నాయకులంతా పాల్గొని జైశ్రీరామ్... జై జై శ్రీరామ్.... రామ్ లక్ష్మణ్ జానకి... జై బోలో హనుమాన్ కీ అనే నినాదాలతో హోరెత్తించారు.



# గ్రామ ప్రజల సహకారంతోనే... గ్రామ అభివృద్ధి సాధ్యం.

**పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ హన్మమ్మ.**



ఏప్రిల్ 2,(నగరనిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం పోల్కంపల్లి గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ హన్మమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న పలు సమస్యల పైన తీర్మానాలు కూడా చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ హన్మమ్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలందరి సహకారం తో పోల్కంపల్లి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు,గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ హనుమాన్ విజయోత్సవ ర్యాలీ



చౌటుప్పల్ 2 ఏప్రిల్ ( నగర నిజం) చౌటుప్పల్ మున్సిపాలిటీ 9 వ వార్డులో గల పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ జెండా ఊపి స్వామి వారి శోభాయాత్రప్రారంభించారు. కాషాయ వస్త్రాలతో భక్తులు, జై హనుమాన్, జైశ్రీరామ్ నినాదాలతో పుర వీధులలో భక్తి శ్రద్ధలతో పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్ కుమార్, బొడిగె బాలకృష్ణ, పోలోజు శ్రీధర్ బాబు, దేవాలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పంపిణీలో అవకతవకలకు తావులేదు

**పౌరసరఫరాల శాఖ సేవలు పారదర్శకంగా నిర్వహించాలి**

**పిడిఎస్ బియ్యం ప్రజలకు పంపిణీలో అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై కఠిన చర్యలు**

**టేక్మాల్ మండలం వెలుపుగొండ రేషన్ షాపును జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు**

**రేషన్ డీలర్ దినకర్ పై ఈ.యాక్ట్1995 నిబంధనల ప్రకారం06-ఏ కేసు నమోదు**

**జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్.**



పిడిఎస్ బియ్యం పంపిణీలో అవకతవకలకు తావులేదు

మెదక్ బ్యూరో ,2 ఏప్రిల్ 2026 మెదక్ జిల్లాలో పౌరసరఫరాల శాఖ విధులు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ వెల్లడించారు. గురువారం వార్తాపత్రికలలో రేషన్ షాపులో అక్రమాలు అనే వార్తకు స్పందించిన నిత్యానంద్ టేక్మాల్ మండలం వెలుపుగొండ గ్రామం 1708004 రేషన్ షాప్ ను జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు స్టాక్ రిజిస్టర్లు మరియు భౌతిక నిలువలను పరిశీలించగా రేషన్ షాప్ డీలర్ శ్రీ దినకర్ వద్ద 36.32 క్వింటాల పిడిఎస్ బియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారించబడిందని వెల్లడించారు దీనిపై సంబంధిత డీలర్ పై ఈసీ యాక్ట్ 1955నిబంధనల ప్రకారం 6-ఏ కేసు నమోదు చేయబడింది అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ సేవలు అత్యంతపారదర్శకంగా నిర్వహించాలని ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రేషన్ షాపు డీలర్లుకు తగు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను మార్గదర్శకాలను మరియు సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించడం జరిగిందన్నారు మూడు నెలలకు సంబంధించిన బియ్యం కార్డుదారులకు ఎలాంటి అవకతవకలకు పాలుపలకుండా సక్రమంగా పంపిణీ చేయవలసిందిగా సూచించారు. రేషన్ షాప్ డీలర్లు భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిఎస్ మినీ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బడంగ్పేట్ డివిజన్ ఏప్రిల్ 2 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్లోని సిరిపురం యాదయ్య గ్రౌండ్ ఎదురుగా సరికొత్త హంగులతో నిర్మించిన సిఎస్ మినీ ఫంక్షన్ హాల్ ను మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి ఈ మినీ ఫంక్షన్ హాల్ పేద మధ్యతరగతి వాళ్లకు అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు.సి ఎస్ మినీ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ బడంగ్పేట్ నాదర్గుల్ మెయిన్ రోడ్డుపై ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ హాలు నిర్మించామని ఆయన తెలిపారు.బర్త్ డే, శారీ ఫంక్షన్, పుట్టు పంచలు అనేక కార్యక్రమాలు వేడుకలు చేసుకునే వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల బంధువు 316వ వర్ధంతి



మొయినాబాద్, ఏప్రిల్ 2 (నగర నిజం): 316వ పాపన్న వర్ధంతి సభలో నాయకులు పిలుపు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గౌడ సంఘాల సమన్వయ కమిటీ, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సభ అంబాల నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడిన నాయకులు మాజీ మంత్రి వర్యులు వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్,బహుజన బతుకమ్మ,విప్లవ గాయని విమలక్క, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ. పాపన్న సామాన్య కల్లుగీత వృత్తి తిచేసుకుంటూనే బహుజన రాజ్యాన్ని స్థాపన నిర్మించిన గొప్ప సంఘసంస్కర్త,మానవతావాదని వారు కొనియాడారు ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని నాడే వేల బహుజన సైన్యాన్ని ఏర్పాటు చేసి ఒక్కొక్క కోటకు ఒక్కొక్క బహుజనులను రాజు తయారుచేసిన గొప్ప చక్రవర్తి అని చరిత్రను తెలియజేశారు నేటికి ఈ కులాలు పాపన్న చరిత్రను అర్థం చేసుకోవడంలో వెనుపడ్డారన్నారు మేమెంతో మాకంత వాట దక్కేంతవరకు పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని నిర్మించుకోవాలని వారు ప్రతిజ్ఞ పూనారు. తక్షణమే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను పేరు పెట్టాలని. ట్యాంక్ బండ్ పై ప్రభుత్వం నెలకొల్పే పాపన్న విగ్రహ రూపకల్పనకు బీసీ,గౌడ సంఘాల అభిప్రాయంతో కూడిన విగ్రహం నెలకొల్పాలని. పాపన్న కోటలను పరీక్షించటం,పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడం,పాపన్న గౌడ్ పేరుతో పార్కులకు,నూతనంగా నిర్మించే కారిడార్లకు, రోడ్లకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గ గౌడ్, బైరు శేఖర్, బత్తిని కీర్తి లతా,యెలికట్ట్ విజయ్ కుమార్ గౌడ్,లింగేస్ యాదవ్, సింగం నాగేశ్వర్, చెన్న శ్రీకాంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో ఘనంగా బీఆర్ఎస్ యువ నేత మాణిక్ యాదవ్ జన్మదిన వేడుకలు



నగర నిజం ఏప్రిల్ 02:సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జి హెచ్ ఎం సి పరిధిలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆయనకు పార్టీ నేతలు, యువజన విభాగం ప్రతినిధులు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాణిక్ యాదవ్ రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రజలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.జన్మదినాన్ని పురస్కరించుకుని కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. నిరుపేదలకు, అవసరార్థులకు తమ వంతు సహాయం అందిస్తూ మాణిక్ యాదవ్ తన ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, అభిమానులు మరియు అమీన్పూర్ పరిధిలోని పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అభిమానుల సందడితో మాణిక్ యాదవ్ నివాసం కిక్కిరిసిపోయింది.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సీనియర్ జర్నలిస్టు వై. నాగరాజు సేవలు అమోఘం

**సమాజాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన జర్నలిస్ట్ వై. నాగరాజు**

**సామాన్య ప్రజల కోసం ఎనలేని సేవలందించారు**

**జర్నలిస్టులకు వై. నాగరాజు మార్గదర్శి**

**నిలువుటద్దం పత్రిక సమాజ హితం కోసం పనిచేస్తుంది**

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



కూకట్పల్లి మార్చి 02,(నగర నిజం ప్రతినిధి) :కార్యక్రమానికి హాజరైన మిరియాల రాఘవరావు, గాలి బాలాజీ, పిఎస్ఆర్కే భగవాన్, హెచ్ఎం మూర్తి, కాంగ్రెస్ నేతలు సుదర్శన్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, ఫణి.సమాజ అభివృద్ధికి సీనియర్ జర్నలిస్ట్ వై. నాగరాజు ఎనలేని సేవలందించారని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. హైదరాబాదులో సీనియర్ జర్నలిస్ట్ వై. నాగరాజు ప్రథమ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ, సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్న జర్నలిజం లో జర్నలిస్టుగా పనిచేసిన వై నాగరాజు తన కలం ద్వారా ఎన్నో అన్యాయాలు, అక్రమాలను వెలికి తీసారని సమాజ హితం కోసం ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి నిరుపేదలు అభివృద్ధి చెందడానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది అన్నారు. ప్రశ్నించే గొంతుకగా ఉండి అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించిన జర్నలిస్టు వై నాగరాజు అని చెప్పక తప్పదన్నారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నిలువుటద్దం అనే పత్రికను ప్రారంభించి సమాజానికి ఎంతో సేవలు అందించిన ఘనత వై. నాగరాజు ది అని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ మాట్లాడుతూ, వై నాగరాజు జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తూనే నిరుపేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వై నాగరాజు లేని లోటు తీర్చలేనిదని ఆయన ఆశించిన ఆశయ సాధన కోసం నిలవడం పత్రికను వారి కుటుంబ సభ్యులు కొనసాగిస్తూ సేవలందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వై నాగరాజు సతీమణి వై రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు విద్య వెంకట్, గంట్ల రాజిరెడ్డి, శైలజ, కుటుంబ సభ్యులు వై మౌనిక, జ్యోతి, ఉష, ఉమా, లావణ్య, రాజు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


# హనుమాన్ శోభాయాత్రతో పులకించిన శంషాబాద్

**మా శేరావాలి సేవా సమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు**

**జెండా చౌరస్తా నుండి శంషాబాద్ పురవీధుల మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగిన శోభాయాత్ర**

**జైశ్రీరామ్.... జై బోలో హనుమాన్ కీ నినాదాలతో మారుమోగిన శంషాబాద్**

**రాజకీయాలకు అతీతంగా హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న నేతలు**











రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ పులకించిపోయింది. గల్లీ గల్లీ మే అన్నట్లుగా ఎటు చూసినా కాషాయం జెండాలతో శంషాబాద్ సింగారించుకుంది. శంషాబాద్ మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ సారధ్యంలో గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ రథంపై అంజనీపుత్రుడి విగ్రహాన్ని పెట్టి శంషాబాద్ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శంషాబాద్ లోని జెండా చౌరస్తా నుండి మొదలైన హనుమాన్ శోభాయాత్ర.... ఓల్డ్ పోలీస్ స్టేషన్, సిద్ధప్ప రోడ్, ఆర్టీసీ చౌరస్తా, శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్, శంషాబాద్ కూరగాయల మార్కెట్ మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంత శోభాయాత్రలో పాల్గొన్నారు. మెడలో కాషాయం కండువా.... తలకు కాషాయం తలపాగా చుట్టుకుని జైశ్రీరామ్.... జై జై శ్రీరామ్.... రామ్ లక్ష్మణ్ జానకీ.... జై బోలో హనుమాన్ కీ అనే నినాదాలతో హోరెత్తించారు. మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో శంషాబాద్ మాజీ సర్పంచులు ఆర్ గణేష్ గుప్తా, రాచమల్ల సిద్దేశ్వర్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దూడల వెంకటేష్ గౌడ్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), కొడిగంటి చంద్రారెడ్డి, తీగల శివ ముదిరాజ్ (సామాజికవేత్త, కాంగ్రెస్ నేత), సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, ఉప్పునుంతల అజయ్, శ్రీకాంత్ యాదవ్, బండి శ్రీకాంత్ యాదవ్, స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, నానం నరేష్ (శంషాబాద్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు), బీజేపీ నేతలు చింతల నందకిషోర్ గుప్తా, కొప్పుల ప్రశాంత్ కుమార్, కొనమొల్ల దేవేందర్, రాజి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గులాబీ పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, బైరమోని మల్లేష్ ముదిరాజ్,మా శేరావాలి సేవాసమితి నేత బండారు శివకుమార్ అలియాస్ లడ్డు సహా శంషాబాద్ కు చెందిన ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





### శోభాయాత్రలో పాల్గొన్న ప్రముఖులు

మరోవైపు శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి తో పాటు సినీ నటుడు ఇంద్రసేన్, బాలేశ్వర్ తదితర ప్రముఖులు హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. మెడలో కాషాయం కండువాలు, తలకు కాషాయం తలపాగాలు చుట్టుకుని శోభాయాత్రలో పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు.

### ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

శోభాయాత్ర సందర్భంగా చిన్నారుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకల్లో హైలైట్ గా నిలిచాయి. ఆద్యంత భక్తి భావ ఉట్టిపడేలా బ్యాండ్ మేళాలు.... డీజే హోరు మధ్యన చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు శంషాబాద్ వాసులను భక్తి పారవశ్యంలో మునిగిపోయేలా చేశాయి.

### గట్టి భద్రతా చర్యలు చేపట్టిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు

హనుమాన్ జయంతి సందర్భంగా శంషాబాద్ లో నిర్వహించిన శోభాయాత్ర కు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ సంజీవ ఆధ్వర్యంలో పోలీసులు అడుగడుగునా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. శోభాయాత్ర సందర్భంగా ర్యాలీకి ఆటంకాలు తలెత్తకుండా వాహనాలను డైవర్ట్ చేస్తూ ట్రాఫిక్ ను నియంత్రించారు. దీంతో శంషాబాద్ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా హనుమాన్ శోభాయాత్ర వైభవంగా కొనసాగింది.

### సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం

హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకొని శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి హనుమాన్ దేవాలయం ఎదురుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ధర్మగిరి క్షేత్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్టు సమితి నేతలు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు**

**భక్తులకు అన్నదానం నిర్వహించిన ధర్మసాయి సేవా ట్రస్ట్ సమితి నేతలు**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని చారిత్రక ధర్మగిరి సాయిబాబా క్షేత్రంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ ధర్మగిరి సాయిబాబా సేవ సమితి నేతలు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గురువారం నాడు హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ధర్మగిరి సాయిబాబా లోని అంజనీ పుత్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆద్యంతం భక్తి భావం ఉట్టిపడేలా ధర్మగిరి క్షేత్రాన్ని కాషాయం జెండాలతో రెపరెపలాడేలా చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ కమిటీ నేతలు శివ సాయి దత్తు, స్వాతి దత్తు బప్పనాడు కుటుంబ సమేతంగా శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ తో పాటు శివారు ప్రాంతాల నుండి భక్తులు ధర్మగిరి క్షేత్రానికి భారీగా తరలివచ్చారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దీంతో ధర్మగిరి క్షేత్రం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న భక్తులకు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంజనీపుత్రుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. మరోవైపు వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

# ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగ పానకం పంపిణీ కార్యక్రమం



కూకట్పల్లి మార్చి 02,(నగర నిజం ప్రతినిధి) :విద్యార్థి నాయకుడు యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ లో గల ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగ పానకం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య ,పూజలు నిర్వహించి పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్ ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీందర్రావు,రమేష్,నరహరి గౌడ్,మారుతి ప్రసాద్, అఖిల్, కళ్యాణ్,రాకేష్,జైహింద్ సోనాల్, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంతి వద్ద ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్లు

**అగ్నికి ఆహుతి అయిన గుడిసెలు**

**ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం**

**మంటలు ఆర్పి వేసిన ఫైర్ సిబ్బంది**











రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి వద్ద ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఓ ఇల్లుతో పాటు పలు గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన స్థానిక పోలీసులు.... అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలు ఆర్పి వేయించారు. కలకలం రేపిన ఈ ఘటన శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వెనకాల గురువారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వెనకాల గల సాయి నగర్ కాలనీలో నిరుపేదలు తాత్కాలిక ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. అయితే గురువారం నాడు ఇంట్లో ఉన్న వారంతా కూలి పని కోసం బయటకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు ఇంట్లో ఉన్న మూడు సిలిండర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. మంటల దాటికి ఇల్లు తో పాటు పక్కనే ఉన్న మరో రెండు గుడిసెలు కాలి బూడిద అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు.... అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలు ఆర్పి వేయించారు. అయితే అప్పటికే మంటల దాటికి ఇల్లు తో పాటు పక్కనే ఉన్న గుడిసెలు అగ్నికి ఆహుతి కావడంతో కార్మికులు గుండెలు పగిలేలా రోదించారు. ఇంట్లో ఉన్న తిండి గింజలతో పాటు ఇంట్లో దాచుకున్న డబ్బులు, చివరికి ఆధార్ కార్డులు సైతం అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు బోధిస్తున్నారు.అయితే ప్రమాదానికి కాగల కారణాలు ఏమిటంటే ఇంకా తెలియాల్సి ఉంది. ఎండవేడికి సిలిండర్లు పేలిపోయాయా.... లేక ఇంట్లో ఉన్న దీపం నిప్పురవ్వలు ఎగిసి పడడం వల్ల సిలిండర్లు బ్లాస్ట్ అయ్యాయా అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు ప్రమాదం జరిగిన ఘటనా స్థలంలో మూడు సిలిండర్లు పేలి పోయి కనిపించడం పలు అనుమానాలకు తావిస్తోంది.తాత్కాలిక నివాసాల్లో సిలిండర్లు ఎలా స్టాక్ చేసి ఉంచారు అన్నది తేలాల్సి ఉంది.ఈ నేపథ్యంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# కుంట్లూరులో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్



హయత్ నగర్, ఏప్రిల్ 2 (నగర నిజం): హనుమాన్ విజయోత్సవం సందర్భంగా కుంట్లూరు డివిజన్ పరిధిలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో "భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్",మరియు "బిజెపి నేత కుంట్లూర్ వెంకటేష్ గౌడ్" పాల్గొని భక్తులతో కలిసి శోభాయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా ఆయన హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. భక్తి గీతాలు, డోలు వాయిద్యాలతో శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ఎల్బీనగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు**
**'అంబాల మల్లేష్ గౌడ్' ఆధ్వర్యంలో**
**అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 'కూరెళ్ళ వేములయ్య గౌడ్'**





ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (నగర నిజం): బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఎల్బీనగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్" నేతృత్వంలో నిర్వహించారు. "అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ గౌడ సంఘాల కో–చైర్మన్ కూరెళ్ళ వేములయ్య గౌడ్" ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహ ప్రతిష్ట పనులను ప్రభుత్వం వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ బహుజన రాజ్యాధికార సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆయన జీవన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు, బీసీ సంఘాల రాష్ట్ర నాయకుడు దుస్స యాదగిరి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, భారాస నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. గౌడ కుల బాంధవులు మరియు బహుజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయపల్లి శేఖర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బందారం అనిల్ గౌడ్, ఉపాధ్యక్షురాలు పద్మజా గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఐలి మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (నగర నిజం): హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లో పలు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, బద్దుల వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమాన్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో లింగారెడ్డి పేట్ గ్రామంలో గ్రామ సభ



మెదక్ బ్యూరో :నగర నిజం :మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట్ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా గ్రామ సభను రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు లింగారెడ్డి పేట్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ ప్రజలు,మహిళలు,పెద్ద సంఖ్యలో హాజరై గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సమావేశంలో గ్రామంలో అమలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు,తాగునీరు,పారిశుధ్యం,వీధి దీపాలు,రహదారులు,పశువైద్య సేవలు తదితర అంశాలపై సమీక్ష జరిగింది.ప్రజలు తమ సమస్యలను గ్రామ సభలో వెల్లడించగా వాటి పరిష్కారానికి సర్పంచ్ పాలకవర్గం మరియు అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలన సాగిస్తున్నామని సర్పంచ్ పెంటాగౌడ్ పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి వెంకటేష్, మనోహరాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్రవంతి,వార్డు సభ్యులు అలాగే లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఏఎన్ఎం విజయకుమారి,అంగన్వాడీ టీచర్ భవాని,వీవోఏ ఎస్. మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, వాటర్ మెన్ దుర్గయ్య పలు శాఖల అధికారులు,గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

హమీదుల్లానగర్ లో వైభవంగా హనుమాన్ జయంతి

# బైక్ ర్యాలీతో శోభాయాత్రలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్

**అంజనీపుత్రుడికి వట్టెల సతీష్ యాదవ్ ప్రత్యేక పూజలు**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని హమీదుల్లానగర్ లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన శోభాయాత్ర సందర్భంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న స్థానిక మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్.... అంజనీపుత్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నాడు హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని హమీదుల్లానగర్ లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. పార్టీలకు అతీతంగా హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు.... జై హనుమాన్.... రామ్ లక్ష్మణ్ జానకీ.... జై బోలో హనుమాన్ కీ అనే నినాదాలతో హోరెత్తించారు. స్థానిక మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీతో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్, స్థానిక యువకులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా వట్టెల సతీష్ యాదవ్ స్థానిక హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనీ పుత్రుడు ఆంజనేయుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకుంటున్నట్లు వట్టెల సతీష్ యాదవ్ ప్రకటించారు. సనాతన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# అమీన్‌పూర్‌లో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో పాల్గొన్న హిందూ బంధువులు

**మారుమోగిన జై శ్రీరామ్ నినాదాలు**
**బీజేపీ నేత అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో**



నగర నిజంఏప్రిల్ 02 సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ శోభాయాత్ర భక్తుల కోలాహలం మధ్య ఘనంగా కొనసాగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.?బీరంగూడ సండే మార్కెట్ నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర స్థానిక హనుమాన్ దేవాలయం వరకు సాగింది. దారిపొడవునా భక్తులు కాషాయ జెండాలు చేతబూని, "జై శ్రీరామ్.. జై హనుమాన్" అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. యువత పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.?ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అమీన్ పూర్ సీఐ నరేష్ భారీ బందోబస్తు నిర్వహించారు.శాంతిభద్రతల నడుమ శోభాయాత్ర విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# హనుమాన్ శోభాయాత్రలో మహిళా మహిళా నేతల సందడి

**పురుషులతో పోటీపడుతూ శోభాయాత్రలో పాల్గొన్న మహిళా నేతలు సుష్మా మహేందర్ రెడ్డి, మడుపతి పరమేశ్వరి నరేందర్**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో వివిధ పార్టీలకు చెందిన మహిళలు నేతలు సందడి చేశారు. పురుషులతో పోటీపడుతూ జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. గురువారం నాడు శంషాబాద్ మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర లో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, గులాబీ పార్టీ సీనియర్ నాయకురాలు మడుపతి పరమేశ్వరి నరేందర్ తో పాటు పలువురు మహిళా నాయకులు సందడి చేశారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు మెడలో కాషాయం కండువాలు వేసుకొని తలకు కాషాయం తలపాగా చుట్టుకుని శోభాయాత్రలో పాల్గొన్నారు. అయితే పురుషులతో పోటీ పడుతూ శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకురాలు మడుపతి పరమేశ్వరి నరేందర్ సైతం శోభాయాత్రలో హుషారుగా పాల్గొన్నారు. తలకు కాషాయం తలపాగా చుట్టుకొని జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. శోభాయాత్రలో పాల్గొంటున్న వారిని ఉత్సాహ పరుస్తూ వారు శోభాయాత్రలో ముందుకు కదిలారు..

# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**శంషాబాద్‌లో నిర్వహించిన శోభాయాత్ర లో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నరేందర్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. పార్టీలను పక్కనపెట్టి హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న నరేందర్.... అంజనీ పుత్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పాల్గొన్నారు. జండా చౌరస్తా నుండి సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న నరేందర్.... ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు శంషాబాద్ ప్రజానీకానికి నరేందర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సనాతన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నరేందర్ పేర్కొన్నారు. శంషాబాద్ లో మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శోభాయాత్రకు పార్టీలకు అతీతంగా ప్రజలంతా బ్రహ్మరథం పట్టడం అభినందనీయమని నరేందర్ ప్రశంసించారు. దిన దినానికి హిందూ సమాజంలో చైతన్యం వస్తుందని, ఇందుకు హనుమాన్ శోభాయాత్ర గ్రాండ్ సక్సెస్ కావడం ఒక చక్కని ఉదాహరణ అని నరేందర్ పేర్కొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మరకత లింగం దేవాలయంలో ఘనంగా అక్కమహాదేవి మాత జయంతి వేడుకలు









నాగోల్/ నగర నిజం : నాగోల్ మమతా నగర్ బసవేశ్వర నగర్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మరకత లింగం దేవాలయంలో శివ శరణి అక్కమహాదేవి మాత సేవ సమితి హైదరాబాద్ అధ్యక్షులు అన్నపూర్ణ వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఉమా కళాదార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అక్కమహాదేవి మాత జయంతి వేడుకలు, మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అభిషేకం, షోడోశ ఉపచార పూజలు, అలాగే అమ్మవారికి డోలారోహణం, అమ్మవారి ప్రవచనాలు, అమ్మ వారి గీతాలాపన ఆలపించారు. మంగళ హారతులు, తీర్థ ప్రసాద వితరణ ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా అక్కమహాదేవి మాత జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే దీంతోపాటు మహిళా దినోత్సవ వేడుకలు అందులో భాగంగా గేమ్స్ నిర్వహించడం జరిగింది. అక్కమాహా దేవి మాత మహిళా మణులందరికీ ఆదర్శమని అన్నారు. ఆమెను అందరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తమ సంస్కృతి సంప్రదాయాలు తల్లిదండ్రులు తమ పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు. దాదాపుగా ఈ వేడుకలో 150 మందికి పైగా మహిళలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం అక్కమహాదేవి మాత జయంతోత్సవాలు ఇక్కడ నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాలి చంద్రకళ, జొన్నల ఉమాదేవి, జయశ్రీ, జయ, రుద్రమాదేవి, సిందిగేరి కవిత సతీష్, మంజుల, అరుణ, అరుంధతి, సుజాత సరిత ఇతర మహిళా సభ్యులు, ఆలయ జనరల్ సెక్రెటరీ వాలి బసవరాజ్, వీరయ్య, కోశాధికారి జగదేవ్ వీరమట్, శివశంకర్, విజయ శంకర్, పసారం శ్రీనివాస్, కిరణ్, వినోద్ వాలి సంజు, శ్రీశైలం, ఆలయ అయ్యగారు శ్రీధర్, మల్లికార్జున్, లాల్కోట వీరప్ప, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జమ్మిచెట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మహా అన్నదానం




పెద్ద అంబర్పేట్, 2, ఏప్రిల్ (నగర నిజం) : పెద్ద అంబర్పేట్ జమ్మిచెట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఇటుకల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు విస్తృతంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఆలయంలో మహా హోమాలు, ప్రత్యేక పూజలు, హవనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పూజలు అనేక రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప పొందాలని సూచించారు. ఆలయ పరిసరాలను అలంకరించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.అనంతరం ఇటుకల జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాంరెడ్డి, అర్చకులు రోహిణి మహారాజ్, నీరజ్ మహారాజ్, అమన్ శుక్ల పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## -ఎమ్టీ సేవలకు వందనం -

# 108 కార్యాలయాల్లో ఘనంగా ఎమ్టీ డే వేడుకలు



సరూర్ నగర్, 2 ఏప్రిల్ (నగర నిజం) : రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాల కోసం నిరంతరం పోరాడుతున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సిబ్బంది సేవలను గౌరవిస్తూ సరూర్ నగర్, హయత్ నగర్ ప్రాంతాల్లో ఎమ్టీ డే వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కార్యాలయాల్లో కేక్ కట్ చేసి ప్రతి ఎమ్టీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అత్యవసర పరిస్థితుల్లో క్షణాల విలువను అర్థం చేసుకుని వేగవంతంగా స్పందిస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్న ఎమ్టీ సిబ్బంది సేవలు సమాజానికి అమూల్యమైనవని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రమాదం సంభవించిన ప్రతి సందర్భంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, జిల్లా సమన్వయకర్త కుంట రాజబాబు మాట్లాడుతూ ఎమ్టీ సిబ్బంది కేవలం ఉద్యోగులు కాదని, ప్రాణాలను కాపాడే యోధులని పేర్కొన్నారు. ప్రతి కాల్‌కు క్షణాల్లో స్పందిస్తూ ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారని తెలిపారు.వేగం తమ ఆయుధమని, సేవ తమ ధర్మమని ఎమ్టీ సిబ్బంది నినదించారు. ప్రమాదంలో ఎవరూ ఒంటరిగా లేరని, 108 సేవలు ఎప్పుడూ ప్రజలతో ఉంటాయని చెప్పారు. ప్రతి ప్రాణం అమూల్యమని భావిస్తూ నిరంతరం సేవలందిస్తున్న ఎమ్టీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్టీ సిబ్బంది పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ 'పార్టీ విత్ ఎస్ఆర్‌కే' ప్రచారం విడుదల




హైదరాబాద్ 2 ఏప్రిల్ (నగర నిజం) :=: సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తన తాజా '1 మిలియన్ ఫాంటసీస్' ప్రచారాన్ని సామాన్యమైన హోర్డింగ్ నుండి లైవ్ పార్టీకి మార్చిన ఒక గొప్ప, ప్రదర్శన ఆధారిత అవుట్ ఆఫ్ హోమ్ (ఓఓహెచ్) యాక్టివేషన్ ద్వారా విడుదల చేసింది.ఈ వేడుకను చూడటానికి విచ్చేసిన వేలకొలదీ వారిని ఆకట్టుకుంటూ, ఈ ఇన్స్టలేషన్ సంప్రదాయిక బిల్ బోర్డ్ ఫార్మాట్ ను పునఃరూపకల్ప చేసింది మరియు దానిని ఒక లైవ్ వినోద అనుభవముగా మార్చింది.ఈ ప్రారంభ సమయములో తాను లక్షలాది మంది ఫాంటసీలను నెరవేర్చుటకు వస్తున్నాను అని ప్రకటిస్తున్నా షారుఖ్ ఖాన్ వీడియోతో అకస్మాత్తుగా సజీవంగామరిన భారీ డార్క్ ఫాంటసీ హోర్డింగ్ అందరిని ఆకట్టుకుంది. క్షణాలలోనే, సంగీతము, కాన్ఫెట్టి పేలుళ్ళు మరియు చూడటానికి, రికార్డ్ చేసుకోవటానికి మరియు ఆనందించటానికి నిలబడిన జనాలతో ఆ చోటు అప్పటికప్పుడు ఒక పార్టీగా మారిపోయింది.వాళ్ళు "పార్టీ విత్ ఎస్ఆర్‌కే" ఫాంటసీని 40 మంది అదృష్టవంతులైన వినియోగదారులకు నెరవేరుస్తారని ఈ ప్రచారములో భాగంగా ఈ బ్రాండ్ వెల్లడించింది. ఒక బిల్ బోర్డ్ పైనే హోస్ట్ చేయబడిన మొట్టమొదటి పార్టీగా ఏర్పాటు చేయబడింది. ఈ సెటప్ అవుట్ డోర్ మీడియా మరియు లైవ్ అనుభవాల మధ్య చిన్న గీతను చెరిపేసిన ఒక వేడుకలో భాగం అయ్యే అవకాశం ఫ్యాన్స్ కు ఇచ్చింది.ఈ ప్రారంభం గురించి మాట్లాడుతూ, సూరజ్ కథూరియా, విపి మరియు హెడ్ ఆఫ్ మార్కెటింగ్, బిస్కెట్స్, ఫుడ్స్ డివిజన్, ఐటిసి లి., ఇలా అన్నారు,"సంప్రదాయికంగాఅవుట్ డోర్ మీడియా కొంత దూరం నుండి చూడటానికి రూపొందించబడింది. ఈ యాక్టివేషన్ తో, ఒక హోర్డింగ్ ను ప్రజలు పాల్గొని వేడుక జరుపుకునే ఒక అరుదైన అనుభవముగా మార్చిదాని సరిహద్దులను చెరిపేయాలని మేము అనుకున్నాము. 'పార్టీ విత్ ఎస్?ఆర్?కే" వేడుక ప్రచారముఉద్దేశించబడిన విస్తృతమైన అనుభవాలలోకి తొంగి చూసేదిగా రూపొందించబడింది."సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ '1 మిలియన్ ఫాంటసీస్ క్యాంపెయిన్' యొక్క విస్తరణగా భావించబడిన ఈ యాక్టివేషన్ నుండి అత్యున్నత ప్రతిఫలం ఆశించబడుతోంది --షారుఖ్ ఖాన్ తో సంబరం జరుపుకొని పార్టీ చేసుకునేందుకు జీవితములో-ఒకసారివచ్చే అవకాశం అని చెప్పారు

NN TV
TELANGANA
నగర నిజం